శ్రీకాంతరావుకు సన్మానం

శ్రీకాంతరావును సన్మానిస్తున్న నాయకులు

వనపర్తి టౌన్, మార్చి 29 : డిప్యూటీ తాసీల్దార్‌గా ఉద్యోగ విరమణ చేస్తున్న బక్షి శ్రీకాంతారావుకు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. రావుల తరపున బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ ఆశోక్ శనివారం శ్రీకాంత్‌రావు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గౌస్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌కు..

వనపర్తిటౌన్, మార్చి 29 : వనపర్తి జిల్లా కోర్టు న్యాయవాదుల బార్ కౌన్సిల్ ఎన్నికలలో బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలుపొందిన ప్రభుత్వ న్యాయవాది కిరణ్‌కుమార్‌ను శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్ సాగర్, సహదేవుడు, మన్నెం, ఈశ్వర్‌రెడ్డి, బాలరాజు ఉన్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోట, మార్చి 29 : క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకొని తోటి క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలో జీఎంఆర్ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఉమ్మడి జిల్లా సీడీసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రాంతంలో క్రీడల్లో ఎవరైతే బాగా రాణిస్తారో అలాంటి వారిని ప్రభుత్వ పరంగా తీర్చిదిద్ది ప్రోత్సహిస్తాకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో వరి కొను గోటు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వేముల హరీశ్ రెడ్డి, కొట్టాల శివకుమార్ రెడ్డిలు కలిసి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శనివారం కొత్త కోటలోని కేఎం పీఎల్ ఆధ్వర్యంలో జీఎమ్మార్ గోల్డ్ కప్ క్రికెట్ పోటీలను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేకు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తకోట మండలంలో యాసంగి వరి ధాన్యం కోతలు మొదలైన సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొను గోటు చేసేవిధంగా కొను గోటు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, బోయేజ్, కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, మేస్త్రీ శ్రీనివాసులు, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జేసీబీ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యకు ప్రభుత్వ కళాశాలనే ఉత్తమం

ప్లకార్డులతో జూనియర్ కళాశాల విద్యార్థులు

ధరూరు, మార్చి 29 : పదో తరగతి విద్యార్థులు తర్వాత మీరు చదివే ఇంటర్ విద్యకు ప్రభుత్వ కళాశాలనే ఉత్తమం అని ఇంటర్ విద్యార్థులు అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు, పది పాస్ అయితే ఇంటర్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేరాలని ప్లకార్డులు అందించారు. ప్రభుత్వ కళాశాలలో క్వాలిటీ, హైయర్ క్వాలిఫికేషన్ కల్గిన అధ్యాపకులు, ఒత్తిడి లేని, ఫీజు భారంలేని విద్యను ఉచితంగ అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్ మంజూరు చేస్తుందని, గ్రామాలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ప్రజలకు, డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
SVS హాస్పిటల్
SVS GROUP OF INSTITUTIONS
MAHABUBNAGAR వారి
శ్రీ విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం
తేది: 31-3-2025 (సోమవారం) నుండి తేది: 8-4-2025 (మంగళవారం) వరకు
జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, కాన్పులు మరియు స్త్రీల వ్యాధులు, చిన్న పిల్లలకు సంబంధించిన వ్యాధులు, కంటి సమస్యలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు, మానసిక వ్యాధులు మరియు కీళ్లు, ఎముకలకు సంబంధించిన సమస్యలున్న వారికి ఉచిత బెడ్ సౌకర్యం కలిగించి రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడును.
గమనిక: ఆరోగ్యశ్రీ వర్తించనివారికి శస్త్రచికిత్సలలో 50% రాయితీ ఇవ్వబడును.
వివరాలకు: 6303444232 , 7893888529

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SPOKEN ENGLISH
★ Spoken English for VIPS at Home (Political Leaders / Officers / Business persons) కేవలం 15 రోజుల్లోనే (రోజు 2 గంటలు) మీ ఇంటికే వచ్చి ఈజీగా ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలో నేర్పించబడును. Training by A.Venkat Reddy, AVR Institute of Spoken English. Cell No.8187041458.
NT-MBNR

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

PLOT FOR SALE
★ఉగాది ఆఫర్: ప్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 29 : క్రీడలతో స్నేహభావం, ఐక్యత పెరుగుతాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా మండలంలోని పామిరెడ్డిపల్లిలో పీపీఎల్ (పామిరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్) క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయగా ఈ పోటీలను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలన్నారు. మొదటి బహుమతి రూ.20వేలు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు ఎం.మన్నెపురెడ్డిలు దాతలుగా ఇవ్వనున్నారని నిర్వాహకులు తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు మన్నెపురెడ్డి, మాజీ ఎంపీపీ రవీచందర్‌రావు, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, నాగేందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, వెంకటరాములు, బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

విధులు నిర్వహించడం
అభినందనీయం

గద్వాల అర్బన్, మార్చి 29 : పోలీస్ శాఖలో విధులు నిర్వహించడం అభినందనీయమని ఎస్సీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ సాయుధ దళ విభాగంలో ఏఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకట్రాములు పోలీస్ శాఖలో 32 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ పొందాడు. ఈ క్రమంలో ఎస్సీ కార్యాలయంలో వెంకట్రాములను ఎస్సీ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ మాట్లాడుతూ 32 సంవత్సరాల పాటు క్రమ శిక్షణతో పోలీస్ శాఖలో పని చేస్తు సేవాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్ఐ వెంకటేశ్, విజయ్ భాస్కర్, చంద్రకాంత్ ఉన్నారు.

జోరుగా ఆస్తిపన్ను వసూళ్లు

అయిజ, మార్చి 29 : పట్టణంలో ఆస్తిపన్ను, నల్లా బిల్లుల వసూళ్లు జోరుగా సాగుతోంది. శనివారం అయిజ పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది పర్యటించి పన్నులు వసూళ్లు చేస్తున్నారు. 2024-25 ఏడాదికి గానూ 8,048 గృహాలు, వాణిజ్య సముదాయాలకు గానూ రూ.1.69 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.1.55 కోట్లు వసూలు చేశారు. రూ.14లక్షల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉంది. ఈనెల చివరిలోగా వంద శాతం పన్నులు వసూళ్లు చేయాలనే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు ఉన్నారు. కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో ఆస్తిపన్ను వసూళ్లు చేస్తున్నారు. పట్టణ ప్రజలు సకాలంలో ఆస్తిపన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక వేలం

మదనాపురం, మార్చి 29 : మండలంలోని గోవింద హళ్లి గ్రామంలో సీజ్ చేసిన 39 ట్రాక్టర్ల ఇసుకను మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో శనివారం తాసీల్దార్ అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో బహిరంగా వేలం వేయగా రామన్‌పాడు గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డి రూ.57వేలకు సొంతం చేసుకున్నట్లు తాసీల్దార్ అబ్రహం లింకన్ శనివారం ప్రకనటలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ కూడా ఇసుకను తరలించరాదని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

పాన్‌గల్, మార్చి 29 : మండలంలోని మాధవరావుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను శనివారం హౌజింగ్ ఏడీ పర్వతాలు, ఎంపీడీవో గోపాల్‌రావు పరిశీలించారు. ఆయా వీధుల్లో లబ్ధిదారులు నిర్మిస్తున్న నూతన ఇండ్లను వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాధవరావుపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 57 మంజూరు కాగా ప్రస్తుతం ఐదుగురు బేస్‌మెంట్ లెవల్ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులందరూ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

హామీలు అమలు చేయాలి

వడ్డేపల్లి, మార్చి 29 : ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని మండలంలోని తిమ్మాజిపల్లెలో దివ్యాంగులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట దివ్యాంగులు నిరసన చేపట్టారు. ఆరు గ్యారెంటీలో భాగంగా దివ్యాంగులకు రూ.4వేల నుంచి రూ.6వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని జయలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, దివ్యాంగులు రాముడు, ఈదన్న, కృష్ణమ్మ, రంగమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పెబ్బేరు, మార్చి 29 : పెబ్బేరు మండలం శాఖాపురంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి

- ఎస్సీ రావుల గిరిధర్

చంద్రశేఖర్‌గౌడ్ దంపతులను సన్మానిస్తున్న ఎస్సీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 29 : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ఎస్సీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయం సమావేశ మందిరంలో ఏఎస్సైగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన చంద్రశేఖర్ గౌడ్‌కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విమరణ కార్యక్రమాన్ని చేప ట్టారు. ముందుగా కుటుంబ సభ్యుల సమక్షంలో చంద్ర శేఖర్ గౌడ్ దంపతులకు పూలమాల, శాలువాతో సత్కరించి బహుమతి ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సీ మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1990వ సంవత్సరంలో చంద్రశేఖర్‌గౌడ్ జిల్లా పోలీస్ వ్యవస్థలోకి కానిస్టేబుల్‌గా అడుగుపెట్టి దాదాపు 35 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి ఈ రోజు ఉద్యోగ విరమణ పొందారన్నారు. అనంతరం ఎస్సీ రావుల గిరిధర్, సిబ్బంది కర తాళ ధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు ఎస్సీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, కార్యాలయ ఏవో సునందన, వనపర్తి సీఐ కృష్ణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది ఉత్తరయ్య

వనపర్తి టౌన్, మార్చి 29 : మానసిక దివ్యాంగులు, బుద్ధిమాంద్యం గల వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి రజిని ఆదేశానుసారం మానసిక దివ్యాంగులు వారికి ఉన్న హక్కుల గురించి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిమాంద్యం, అంగవైకల్యం ఉన్న వారిని కూడా మనతో సమానంగా చూడాలని వారికి మానసిక వైద్యుల చేత మెరుగైన వైద్యం, సౌకర్యాలు కల్పించాలన్నారు. బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన కుటుంబాలు, ఆర్థిక స్తోమత తేని వారు మహిళలు ఉచిత న్యాయం పొందవచ్చని అన్నారు. ఉచిత న్యాయ సేవలకు 15100కు కాల్ చేసి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆర్ఎం అనురెడ్డి మాట్లాడుతూ మేము వైద్యపరమైనటువంటి అన్ని సౌకర్యాలు రోగులకు కల్పిస్తున్నామని, మందులు కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు పంపిణీ చేయడంతో మెరుగైన వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్ శంకర్, పీఎల్‌వి మద్దిలేటి, శ్రీనివాసులు, డ్యూటీ డాక్టర్స్, స్టాఫ్ నర్సులు, రోగులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఆర్డీవో సుబ్రమణ్యం

ముస్లింలకు ఇఫ్తార్ విందు

వనపర్తి టౌన్, మార్చి 29 : జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఆర్డీవో సుబ్రమణ్యం హాజరయ్యారు. హిందూ, ముస్లింల ఐక్యతను చాటడంతో ఇఫ్తార్ విందులు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

అలంపూర్‌లో..

అలంపూర్, మార్చి 28 : రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ప్రభుత్వం తరపున అలంపూర్‌లోని సబ్సిమండీ మసీదులో తాసీల్దార్ మంజుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో మండలంలోని ముస్లింలు, మత పెద్దలు, స్థానిక నాయకులు ఇస్మాయిల్, నీలి శ్రీనివాసులు, రమేశ్, మహేశ్‌గౌడ్, ధనుంజయ, గోపాల్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

వడ్డేపల్లి, మార్చి 29 : వడ్డేపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపాలిటీ సిబ్బందికి ముస్లిం మత పెద్దలు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మత పెద్ద కలీముల్లా, మాజీ కోఆప్షన్ మెంబర్ మైను, సద్దాం, బాబు, ఫకృద్దీన్ పాల్గొన్నారు.

వేలం ఖరారు

మల్దకల్, మార్చి 29 : గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి తిరుమలయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే వారంతపు సంత, తైబజారుకు 2024-25 సంవత్సరానికి గానూ వేలంను నిర్వహించారు. వేలంలో గ్రామానికి చెందిన వడ్డె ఆంజనేయులు రూ.4.13 లక్షలకు వేలం దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్ పరిశీలించారు.

చలివేంద్రం ప్రారంభం

వడ్డేపల్లి, మార్చి 29 : మండలంలోని జూలేకల్ స్టేజి వద్ద పాదాచారుల దాహార్తి తీర్చేందుకు గ్రామ పంచాయతీ తరపున ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎంపీడీవో రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యకి, జయ శంకర్, రాజు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు సరికాదు

గద్వాలరూరల్, మార్చి 29 : క్రైస్తవులపై దాడులు రోజు రోజుకి పెరుగుతున్నాయని, ఇది సరైందికాదని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. క్రైస్తవులు ప్రేమను పంచుతూ శాంతియుత మార్గం అనుసరించాలని బోధించేవారని, మతాన్ని మారుస్తానారని కొందరు దాడులు చేస్తున్నారని ఇది మంచిదికాదన్నారు. కులాలు, మతాలు వేరైనా మనమందరం భారతీయులమని ఒకరి నొకరు ప్రేమిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు.

రైతులకు రుణాలు

మల్దకల్, మార్చి 29 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు 2025-26 సంవత్సరానికి గానూ రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సంఘం సభ్యులతోపాటు రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రుణాలతో పాటు క్రాప్‌లోన్‌లు టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపారు. దీర్ఘకాలిక రుణాలు రూ.2కోట్లు, క్రాప్ లోనులు రూ.2కోట్లుగా నిర్ణయించామన్నారు. రుణాలు పొందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఈవో కిరణ్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడు విష్ణు, డైరెక్టర్లు, రామకృష్ణ, రమేశ్, లోక్యా నాయక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గోపాల్‌పేట, మార్చి 29 : మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఆంజనేయులు(30) ఇటీవల మృతి చెందాడు. విషయం తెలిసిన బీఆర్ఎస్ నాయకులు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన నాయకులు శ్రావణ్‌కుమార్, శేఖర్, రవి, ఓంకార్, మద్దిలేటి, శ్రీను, యాదయ్య, మాసయ్య ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు

వనపర్తిటౌన్, మార్చి 29 : మండలంలోని పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు రోడ్లపై నడిచేటప్పుడు రోడ్డు రవాణా చట్టాన్ని అనుసరించి ఎడమ వైపున నడవాలన్నారు. బాల్య వివాహాలు, ఫోక్సో యాక్ట్, విద్యా హక్కు, మోటార్ వెహికిల్ యాక్ట్ తదితర చట్టాలపై అవగాహన కల్పించారు.

ఉచిత న్యాయ సేవల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్ రాజేందర్‌కుమార్, హెచ్ఎం రంగస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి టౌన్ , మార్చి 29 : విశ్వావసు నామ సంవత్సరం త్రైతశం 47వ సంవత్సర తెలుగు ఉగాది క్యాలెండర్‌ను శనివారం త్రైత సిద్ధాంత ప్రభోత సేవా సమితి మద్దిగట్ల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ సరస్వతి, హెడ్ కానిస్టేబుల్ దామోదర్ ఆవిష్కరించారు. అనంతరం సిబ్బంది పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు వి.రాఘవేంద్రచారి, రవి, సుదర్శన్, మనో హల్, ఆంజనేయులు, జాంగీర్, మహేశ్ ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న డాక్టర్ సాయినాథ్‌రెడ్డి

గోపాల్‌పేట, మార్చి 29 : మండల ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి సాయినాథ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో డెంగీ పాజిటివ్ కేసుల ఇండ్లను శనివారం జిల్లా వైద్యాధికారి సాయినాథ్‌రెడ్డి, డాక్టర్ పరిమళ, డాక్టర్ కృష్ణ కుమారితో కలిసి సందర్శించారు. వారి వివరాలు సేకరించి తగు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిద్ధగౌడ్, నాగమణి, శ్రీనివాస్, వెంటమ్మ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస పథకానికి గడువు పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

వనపర్తిటౌన్, మార్చి 29 : రాజీవ్ యువ వికాస పథకం గడువు పొడిగింపు అవసరమని సీపీఐ పట్టణ కార్యదర్శి రమేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత స్వయం ఉపాధికి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించడం హర్షనీయమన్నారు. ఏప్రిల్ 5వ వరకు దరఖాస్తు గడువు తేదీని పెట్టడంతో తాసీల్దార్ కార్యాలయాల చుట్టూ యువత కులం, ఆధాయ ధ్రువపత్రాల కోసం క్యూకట్టడంతో సర్టిఫికెట్ల జారీలో సైట్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంతేకాకుండా మధ్యలో ఉగాది, రంజాన్ సెలవులు కావడంతో యువత చాలా నిరుత్సాహానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల దరఖాస్తు గడువును ఏప్రిల్ 15వ తేదీ వరకు పొడిగించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఆసక్తి ఉన్న అందరికీ అవకాశం కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించి నిరుద్యోగులకు ఇబ్బందులు లేకుండా దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేశ్, డివిజన్ కార్యదర్శి వంశీప్రసాద్, చిన్న కురుమయ్య పాల్గొన్నారు.

భర్త వేధింపులు తాళలేక
వివాహిత ఆత్మహత్య

కొత్తకోట, మార్చి 29: భార్త వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మాహుతి చేసుకొని మృతి చెందిన ఘటన కొత్తకోట మండలం కానాయపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై ఆనంద్, కుటుంబ సభ్యుల కథనం మేరకు ఆత్మకూరు మండలం తోంపల్లి గ్రామానికి చెందిన న